ABN ఆంధ్రజ్యోతి

# మంగళగిరిలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్

**● 80 ఎకరాల విస్తీర్ణంలో ఎంఐజీ లేఅవుట్ ● ఈ నెల 11న సీఎం జగన్ వర్చువల్ విధానంలో ప్రారంభం**

మంగళగిరి, జనవరి 8: మంగళగిరి సమీపంలోని అమరావతి టౌన్‌షిప్‌లో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ పథకం కింద ఎంఐజీ కాలనీని ఏర్పాటుచేస్తున్నట్టు కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, సీఆర్‌డీఏ కమిషనరు విజయకృష్ణన్‌తో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వివేక్‌యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 11న ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో టౌన్‌షిప్‌ల కింద ఏర్పాటు చేయనున్న 600 ప్లాట్లతో కూడిన ఎంఐజీ లేఅవుట్‌లను ప్రారంభిస్తారని చెప్పారు. మధ్య తరగతి, ప్రభుత్వోద్యోగులకు సరసమైన ధరలపై ఇంటి జాగాను అందించే లక్ష్యంతో ఈ ఎంఐజీ కాలనీలను ఏర్పాటుచేయబోతున్నామన్నారు. సీఆర్‌డీఏ కమిషనరు విజయకృష్ణన్ మాట్లాడుతూ 40 అడుగుల విశాలమైన అంతర్గత రహదారులతోపాటు అన్ని సదుపాయాలతో ఈ లేఅవుట్‌ను రూపొందిస్తున్నామన్నారు. ఈ లేఅవుట్‌లో 200 గజాలు, 240 గజాల ప్లాట్లను కొనుగోలుదారులకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. లేఅవుట్‌ను ఆరు మాసాల్లోగా అభివృద్ధి చేసి ప్లాట్ల కొనుగోలుదారులకు అందించేందుకు సీఆర్‌డీఏ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, సంయుక్త కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, గుంటూరు ఆర్డీఓ భాస్కరరెడ్డి, ఎంటీఎంసి అదనపు కమిషనరు హేమమాలినిరెడ్డి, మంగళగిరి, తాడేపల్లి తహసీల్దార్లు రామ్‌ప్రసాద్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



**లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్, సీఆర్‌డీఏ కమిషనరు విజయ కృష్ణన్, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు**

## పశ్చిమడెల్టాకు 1516 క్యూసెక్కులనీరు

దుగ్గిరాల, జనవరి 8: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 1516 క్యూసెక్కుల నీటిని శనివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.8 అడుగుల నీటిమటం ఉంది. దుగిరాల సబ్‌డివిజన్ నుంచి రేపలెకాలుకు 170

Date : 09/01/2022 EditionName : Guntur PageNo : 14

ఈనాడు
epaper.eenadu.net

# టౌన్‌షిప్ మధ్యతరగతికి వరం



మాట్లాడుతున్న సీఆర్డీఏ కమిషనర్ విజయకృష్ణన్, పక్కన ఎమ్మెల్యే ఆర్కే, కలెక్టర్ వివేక్‌యాదవ్, జేసీ దినేష్ కుమార్ తదితరులు

**మంగళగిరి, న్యూస్‌టుడే:** అమరావతి టౌన్‌షిప్ మధ్య తరగతికి వరమని సీఆర్డీఏ కమిషనర్ విజయకృష్ణన్ అన్నారు. ఆమె శనివారం అధికారుల బృందంతో కలిసి నవులూరులోని టౌన్‌షిప్‌లో ఎంఐజీ ప్లాట్ల ఏర్పాటుకు సంబంధించిన లేఅవుట్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, కలెక్టర్ వివేక్‌యాదవ్, జేసీ దినేష్‌కుమార్, అన్ని శాఖల అధికారులు సమావేశమయ్యారు. విజయ కృష్ణన్ మాట్లాడుతూ పూర్తి లేఅవుట్‌లో ఏర్పాటు చేసే ప్లాట్లను మధ్య తరగతి వర్గాలకు అందజేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. లాభం చూసుకోకుండా అన్ని వసతులు, పార్కు, ఇతర వసతులతో మధ్య తరగతి వర్గాల ఇళ్ల కల నెరవేర్చడానికి ప్రాజెక్టు రూపొందిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రాజెక్టును 13న వర్చువల్‌గా ప్రారంభిస్తారన్నారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మధ్య తరగతి వర్గాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి సీఎం నిర్ణయం తీసుకున్నారు. 80 ఎకరాల్లో ప్లాట్లు వేసి ఇస్తారన్నారు. శాసన రాజధాని అమరావతిని అభివృద్ధికి సీఎం కట్టుబడి ఉన్నారన్నారు.

## చర్మకారుల వాణిజ్య సముదాయ నిర్మాణానికి స్థల పరిశీలన

**తాడేపల్లి, న్యూస్‌టుడే:** నియోజకవర్గంలోని చర్మకారుల కోసం వాణిజ్య సముదాయ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని ఐటీసీ వద్ద అందుకు అవసరమైన స్థలాన్ని ఆయన శనివారం ఆర్డీవో భాస్కర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. గతంలో ఈ నిర్మాణాన్ని నులకపేటలో చేపట్టాలని సంకల్పించామన్నారు. ఆ స్థలం చెరువుది కావడంతో ఐటీసీ వద్ద స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. 26 నాటికి స్థలాన్ని అన్ని అనుమతులతో సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్లు శ్రీనివాసులురెడ్డి, రామ్‌ప్రసాద్, నగరపాలక అదనపు కమిషనర్ హేమమాలినిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డీఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Date : 09/01/2022 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY ) PageNo :

# జగనన్న స్మార్ట్ కాలనీ.. మధ్యతరగతికి వరం

## ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను వైఎస్సార్ జగనన్న కాలనీల ద్వారా నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మధ్యతరగతి కోసం జగనన్న స్మార్ట్ కాలనీలను ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నవులూరు ఉడా టౌన్‌షిప్ పక్కన 81 ఎకరాలలో చేపట్టనున్న జగనన్న స్మార్ట్ కాలనీ స్థలం చదును పనులను కలెక్టర్ వివేక్‌యాదవ్, సీఆర్‌డీఏ కమిషనర్ విజయకృష్ణన్, జేసీ దినేష్‌కుమార్‌తో కలిసి ఆర్కే పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ నగరాన్ని ఆనుకుని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం పక్కన జగనన్న స్మార్ట్ కాలనీ ఏర్పాటు చేయడం గొప్ప వరమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు నిర్ణీత ధరలో 20 శాతం తగ్గింపుతోపాటు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం మంచి నిర్ణయమన్నారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ ఈనెల 11న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా స్మార్ట్ కాలనీల పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో పాల్గొనే ప్రజాప్రతినిధులకు, అధికారుల కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సీఆర్‌డీఏ కమిషనర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ రూ.50 కోట్లతో జగనన్న స్మార్ట్ కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. శరవేగంగా ప్లాట్లు సిద్ధం చేసి కొనుగోలుదారులకు అప్పగించేలా పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమమాలిని, డిప్యూటీ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మంగళగిరి, తాడేపల్లి తహసీల్దార్లు జీవీ రామ్‌ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీవో రామ్‌ప్రసన్న, ఏసీపీ వెంకటేశ్వర్లు, డీఈ కృష్ణారెడ్డి, సీఆర్‌డీఏ అధికారులు జిలాని, చిరంజీవి, జక్రయ్య, ఆంజనేయులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



**నవులూరులోని జగనన్న స్మార్ట్ కాలనీ స్థలం చదును పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే తదితరులు**

# ఎంఐజీ స్కీం శుభపరిణామం: ఆళ్ల



టౌన్‌షిప్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వివేక్, ఎమ్మెల్యే ఆర్కే తదితరులు

**మంగళగిరి రూరల్,జనవరి 8 (ప్రభ న్యూస్):** మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని అమరావతి టౌన్ షిప్‌లో ఎం ఐ జి స్కీం ద్వారా ఇళ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ శనివారం స్థలాన్ని పరిశీలించారు.ఎం ఐ జి పథకానికి ఉన్న డిమాండ్ అందుబాటులో ఉన్న స్థల విస్తీర్ణంపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మాట్లాడుతూ,శాసన రాజధాని మంగళగిరిలో జగనన్న ఎం ఐ జి స్కీం రావటం శుభపరిణామం అని అన్నారు.ఎం ఐ జి క్రింద ఇళ్ల నిర్మాణంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఇప్పటికే ఇక్కడి ప్లాట్‌లకు డిమాండ్ ఉందని అన్నారు.సీఆర్డీఏ కమిషనర్ విజయ మాట్లాడుతూ 6 నెలల్లో ప్రాజెక్ట్ పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ నెల 11 వ తేదీ నుంచి వెబ్ సైట్‌లో ప్లాట్ బుక్ చేసుకోవచ్చని సూచించారు.